# Bilateral Relations Review Meeting (Virtual) between Hon’ble Minister of External Affairs Dr. S. Jaishankar and H.E. Dato Seri Setia Haji Erywan bin PehinDatuPekerma Jaya Haji Mohd. Yusof, Hon’ble Minister of Foreign Affairs-II of Brunei Darussalam

February 18, 2021

---

# విదేశీ వ్యవహారాల మంత్రి గౌరవనీయ డా. ఎస్. జైశంకర్ మరియు బ్రూనై దారుస్సలామ్ రెండో విదేశాంగ మంత్రి గౌరవనీయ డాటో సెరి సెటియా హాజీ ఎరివాన్ బిన్ పెహిన్ డాటు పెకెర్మా జయ హాజీ మహమ్మద్ యూసఫ్ మధ్య ద్వైపాక్షిక సంబంధాల సమీక్షా సమావేశం (వర్చువల్)

ఫిబ్రవరి 18, 2021

1. విదేశీ వ్యవహారాల మంత్రి గౌరవనీయ డా. ఎస్. జైశంకర్ మరియు బ్రూనై దారుస్సలామ్ రెండో విదేశాంగ మంత్రి గౌరవనీయ డాటో సెరి సెటియా హాజి ఎరివాన్ బిన్ పెహిన్ డాటు పెకెర్మా జయ హాజీ మహమ్మద్ యూసఫ్, ద్వైపాక్షిక సంబంధాలను సమీక్షించడం కోసం 18 ఫిబ్రవరి 2021న వర్చువల్ పద్ధతిలో సమావేశాన్ని జరిపారు. ఇరు దేశాల మధ్య న్యూఢిల్లీలో 2019 జూన్‌లో జరిగిన 7వ విడత విదేశాంగ కార్యాలయ సంప్రదింపులకు కొనసాగింపుగా ఈ సమావేశం చోటుచేసుకుంది. ద్వైపాక్షిక సంబంధాలు అన్నింటినీ అదేవిధంగా పరస్పరం ప్రయోజనం కలిగిన ప్రాంతీయ మరియు ప్రపంచ అంశాలను ఇరువురు మంత్రులు చర్చించారు.

2. దేశంలో కోవిడ్-19 మహమ్మారిని సమర్ధవంతంగా కట్టడి చేయడంపై గౌరవనీయ విదేశీ వ్యవహారాల మంత్రి బ్రూనైను కొనియాడారు. 2021 ఏడాదికి గాను ఆసియాన్ ఛైర్మన్‌షిప్‌ను తీసుకున్నందుకు కూడా బ్రూనైను ఆయన అభినందించారు అలాగే ఆసియాన్ ఛైర్మన్‌షిప్‌ను విజయవంతంగా పూర్తిచేయడంలో భారత్ సంపూర్ణంగా సహకరిస్తుందని హామీనిచ్చారు. ఇస్రో యొక్క ప్రస్తుత టెలిమెట్రీ, ట్రాకింగ్ మరియు కమాండ్ (టీటీసీ) స్టేషన్‌ను కొత్త ప్రాంతానికి తరలించే విషయంలో భారత్ అంతరిక్ష కార్యక్రమానికి చేదోడు అందించడం; వివిధ అంతర్జాతీయ సంస్థలలో భారత్ అభ్యర్థిత్వానికి మద్దతు; అలాగే అంతర్జాతీయ

ఉగ్రవాద అంశంపై మద్దతుగా నిలిచినందుకు గాను బ్రూనై ప్రభుత్వానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. కోవిడ్-19 మహమ్మారి సమయంలో విమాన సేవలకు అంతరాయం కారణంగా బ్రూనైలో చిక్కుకుపోయిన భారతీయులను తిరిగి స్వదేశానికి తీసుకురావడంలో సహకరించినందుకు కూడా బ్రూనై ప్రభుత్వానికి ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. బ్రూనై జాతీయులను స్వదేశానికి తరలించడంలో తోడ్పాటు అదేవిధంగా అద్భుతమైన మానవ వనరుల అభివృద్ధికి సహకారం అందించినందుకు గాను భారత్ ప్రభుత్వానికి బ్రూనై దారుస్సలామ్ రెండో విదేశీ వ్యవహారాల మంత్రి గౌరవనీయ శ్రీ హాజీ ఎరివాన్ ధన్యవాదాలు తెలిపారు.

3. ప్రస్తుత ద్వైపాక్షిక సంబంధాల పరిస్థితి పట్ల ఇరువురు మంత్రులు సంతృప్తిని వ్యక్తం చేశారు అలాగే ఇరు పక్షాలు గుర్తించిన రంగాల్లో ద్వైపాక్షిక సహకారం మరియు వాణిజ్యం-పెట్టుబడులను పెంపొందించుకోవడానికి అంగీకరించారు. సంబంధిత రంగాల్లో వ్యవసాయం, ఫుడ్ ప్రాసెసింగ్, ఐసీటీ, ఐటీఈఎస్, ఈ-గవర్నెన్స్, ఎస్&టీ, విద్య, ఆటోమోటివ్స్, ఇంధనం, ఆరోగ్య సంరక్షణ మరియు ఔషధాలు, నిర్మాణం, టెక్స్‌టైల్స్ మరియు దుస్తులు, ఆభరణాలు, తోలు వస్తువులు మరియు పర్యాటకం ఉన్నాయి. రక్షణ రంగంలో ద్వైపాక్షిక సహకారం అంశం కూడా ఈ సందర్భంగా చర్చకు వచ్చింది. ద్వైపాక్షిక యంత్రాంగాలు మరియు ద్వైపాక్షిక వాణిజ్యాన్ని పెంచడానికి చర్యలు తీసుకోవడం కోసం చర్చల దశలో ఉన్న వివిధ అవగాహన ఒప్పందాలు (ఎంఓయూలు) మరియు ఒప్పందాలను సాధ్యమైనంత త్వరగా ఖరారు చేసుకోవడానికి ప్రయత్నించేందుకు ఇరువురు మంత్రులు అంగీకరించారు.

4. బ్రూనై సామర్థ్య నిర్మాణ కార్యక్రమానికి భారత్ అందించిన సహాయాన్ని వినియోగించుకోవడం అలాగే ఈ విషయంలో బ్రూనై పట్ల భారత్ కొనసాగిస్తున్న నిబద్ధత గురించి కూడా చర్చలు జరిగాయి.

5. సంప్రదింపులు, జాతీయ అభివృద్ధిలో ఒకరికొకరు మద్దతు ఇచ్చుకోవడం, అలాగే ఉమ్మడి ప్రపంచ సవాళ్లపై సహకారాన్ని బలోపేతం చేసుకోవడం వంటి అన్ని రంగాల్లో ద్వైపాక్షిక సహకారాన్ని పెంపొందించుకోవాలని ఇరువురు మంత్రులు పునరుద్ఘాటించారు.

**ఫిబ్రవరి 18, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.